ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక



# రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 237 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 3 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్


## మహిళా కానిస్టేబుల్ దారుణ హత్య



**కారుతో ఢీకొట్టి గొంతుకోసి హతమార్చిన తమ్ముడు**
**రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో ఘటన**
**నెలరోజుల క్రితమే ప్రేమ వివాహం చేసుకున్న నాగమణి**

హైదరాబాద్, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం): రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో మహిళా కానిస్టేబుల్ నాగమణి హత్యకు గురయ్యారు. రాయపోలు నుంచి ఎండ్లగూడ వెళ్లే రహదారిపై ఈ ఘటన జరిగింది. హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో నాగమణి విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ..మిగతా 2లో

## కోకాకోలా కంపెనీని ప్రారంభించిన సిఎం రేవంత్



సిద్దిపేట, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం): సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో రూ.1000 కోట్లతో నిర్మించిన కోకాకోలా కంపెనీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్లాంట్‌లో కలియతిరిగారు. కూల్ డ్రింక్ తయారీ వివరాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించడం ఇదే తొలిసారి. సీఎం వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ ఉన్నారు. సీఎం పర్యటన సందర్భంగా కంపెనీలోకి కాంగ్రెస్ నేత నర్సారెడ్డిని పోలీసులు అనుమతించకపోవడంతో కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. కంపెనీ గేటు ధ్వంసం చేసి కార్యకర్తలు లోపలికి దూసుచ్చినట్లు సమాచారం.

# ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం

## అంబులెన్సులు ప్రారంభించిన సీఎం





హైదరాబాద్, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం): ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ మార్గ్‌లోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో 108, 102 వాహనాలకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. 108 సర్వీసుల కోసం 136 అంబులెన్సులు, 102 సర్వీసుల కోసం 77 అంబులెన్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను ఇతర మంత్రులు, నేతలతో కలిసి సీఎం పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో 28 పారామెడికల్, 16 నర్సింగ్ కాలేజీలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు. 33 ట్రాన్స్‌జెండర్ల క్లీనిక్‌లను ప్రారంభించడంతో పాటు 442 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, 24మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు నియామక పత్రాలు అందజేశారు. మైత్రి ట్రాన్స్ క్లీనిక్‌లు ప్రతి గురువారం సేవలందించనున్నాయి. కొత్తగా ప్రారంభించిన వాటితో కలిపి రాష్ట్రంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల సంఖ్య 37కి పెరిగింది. త్వరలోనే గ్రూప్-1 ఉద్యోగాల నియామకపత్రాలు అందజేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ మార్గ్‌లోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఆరోగ్య ఉత్సవాల్లో ఆయన ప్రసంగించారు. "563 మంది గ్రూప్- 1 అధికారులను తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములను చేయబోతున్నాం. చిన్న ఆరోపణ లేకుండా టీజీపీఎస్సీ పని చేస్తోంది. దీన్ని రాజకీయ పునరావాసంగా మార్చదల్చుకోలేదు. అందుకే సీనియర్ ఐఏఎస్ బుర్రా వెంకటేశంను టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా నియమించాం" అన్నారు. విద్య, వైద్యమే మా ప్రాధాన్యత. "ఏడాదిలోనే 14వేల మందిని వైద్య ఆరోగ్యశాఖలో నియమించడం ఒక చరిత్ర. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది వైద్య కళాశాలలు ఇచ్చి ఎలాంటి వసతులూ ..మిగతా 2లో



## మాట మార్చడంతో రేవంత్ పీహెచ్‌డీ

**ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా.. ఇప్పుడు ఒకలా రేవంత్**
**రెండు నాల్కల ఆణిముత్యాల విడుదల**
**రైతుబంధు ఇస్తామని ఎగ్గొట్టాడు : మాజీ మంత్రి హరీశ్‌రావు**

హైదరాబాద్, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం): పూటకో మాట మాట్లాడడం.. మాట మార్చడంలో సీఎం రేవంత్ రెడ్డి పీహెచ్‌డీ పూర్తి చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. రేవంత్ ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా రేవంత్ రెండు నాల్కల ఆణిముత్యాలను తెలంగాణ భవన్ వేదికగా హరీశ్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతుబంధు, బతుకమ్మ చీరలు, ఎల్‌ఆర్‌ఎస్, పోటీ పరీక్షల వాయిదా, కులగణన సర్వే, కూల్చివేతలు, ఏక్ పోలీసు, మద్యం అమ్మకాలు, కాళేశ్వరం ప్రాజెక్టు, సోనియా గాంధీ బలిదేవత, పార్టీ ఫిరాయింపులు, శిలాఫలకాలు, పేపర్ యాడ్స్, మూసీ అభివృద్ధి, అడ్వైజర్లకు కేబినెట్ హోదా, యూట్యూబ్ చానెల్స్, ప్రజాస్వామ్య పునరుద్ధరణ, బూటకపు ఎన్‌కౌంటర్లపై రేవంత్ రెడ్డి మాట్లాడిన డబుల్ స్టాండర్డ్స్‌ను హరీశ్‌రావు వీడియో ఆధారాలతో ..మిగతా 2లో



### అన్ని పార్టీల లోక్‌సభాపక్ష నేతలతో లోక్‌సభ స్పీకర్ భేటీ


న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం): లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్ని పార్టీల లోక్‌సభాపక్ష నేతలతో సమావేశమయ్యారు. పార్లమెంట్‌లోని లోక్‌సభ స్పీకర్ ఛాంబర్ సమావేశం జరుగుతోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమై ఐదు రోజులవుతున్నా ఇప్పటి వరకు ఎలాంటి సభాకార్యకలాపాలు జరగకపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివిధ అంశాలపై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టడం, స్పీకర్ సభను వాయిదా వేయడం జరుగుతోంది. దాంతో పార్లమెంట్‌లో చర్చ చేపట్టడం ప్రభుత్వానికి ..మిగతా 2లో

## మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

**పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు**
**ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై పూర్తయిన విచారణ**



హైదరాబాద్, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం): ఏటూరు నాగారంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. భోజనంలో మత్తుపదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని, చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారని న్యాయస్థానానికి తెలిపారు. మావోయిస్టుల మృతదేహాలపై తీవ్ర గాయాలు ఉన్నాయని న్యాయవాది కోర్టులో వాదించారు. కనీసం వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టం చేశారన్నారు. ఎన్?హెచ్?ఆర్సీ నిబంధనలకు విరుద్ధంగా మావోయిస్టుల పట్ల పోలీసులు వ్యవహరించారని ..మిగతా 2లో



2

### సరికొత్తగా తెలంగాణ తల్లి విగ్రహం

**తెలంగాణ పల్లే తనం ఉట్టిపడేలా రూపకల్పన**
**హైదరాబాద్ నగర శివార్లలలో సిద్ధమౌతోన్న విగ్రహం**
**అత్యంత గోప్పంగా డిజైన్ తయారు**

# ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం

మొదటి పేజీ తరువాయి...

కల్పించలేదు. దేశంలోనే అత్యధిక డాక్టర్లను అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. గత పదేళ్ల పాలనను మీరు ప్రత్యక్షంగా చూశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత విద్య, వైద్యం. 6500 మందిని వైద్యారోగ్యశాఖలో నియమించాలని నిర్ణయించాం. బీఆర్ఎస్ పాలనలో బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగ నియామకాల్లేవు. ఉద్యోగ పరీక్షలు నిర్వహించినా.. పేపర్ లీక్‌ను అరికట్టలేకపోయారు" అని సీఎం విమర్శించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. ఉద్యోగాలిచ్చాం! "కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఉద్యోగాలు ఊడితేనే.. యువతకు ఉద్యోగాలు వచ్చాయి. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 50వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తే.. పరీక్షలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని యువత నమ్ముతోంది. పరీక్షలు వాయిదా వేస్తూ పోతే.. మీ విలువైన యుక్త వయసు వృథా అవుతుంది. మన భవిష్యత్తు 21 నుంచి 35 ఏళ్ల లోపు మీరు చేసే పనులే నిర్ణయిస్తాయి. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఉద్యోగాలు ఇచ్చాం.. ఇదీ మా చిత్తశుద్ధి.



గతంలో ఆర్ఎంపీ డాక్టర్‌ను, తహసీల్దార్‌ను టీజీపీఎస్సీ సభ్యులుగా నియమించారు. పునరావాస కేంద్రాలుగా పబ్లిక్ సర్వీస్ కమిషన్లను మార్చేశారు. చిన్న ఉద్యోగి పెద్ద పెద్ద ఉద్యోగులను నియమించలేరుగా? పబ్లిక్ సర్వీస్ ఉద్యోగాల గురించి పూర్తి అవగాహన ఉన్న అధికారులే సక్రమంగా పరీక్షలు నిర్వహిస్తారు. జిల్లాకో మెడికల్ కళాశాల, నియోజకవర్గానికో 100 పడకల ఆస్పత్రి ఇస్తామన్నారు.. ఇవ్వలేదు.



## మాట మార్చడంతో రేవంత్ పీహెచ్‌డీ

మొదటి పేజీ తరువాయి...

ప్రజలకు చూపించారు. పై అంశాలపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడిండు.. అధికారంలోకి వచ్చాక ఏం మాట్లాడిండు అనే విషయాలను కళ్లకు కట్టినట్లు తెలిపారు హరీశ్‌రావు. కేసీఆర్ రెండు పంటలకే రైతుబంధు ఇస్తున్నాడు.. మేం అధికారంలోకి వస్తే మూడు పంటలకు రైతుబంధు ఇస్తామన్న రేవంత్ వ్యాఖ్యలను హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇక మంచి డిజైన్లతో ప్రతి ఆడబిడ్డకు రెండు చీరలు పంపిణీ చేస్తామన్న విషయాన్ని కూడా గుర్తు చేశారు హరీశ్‌రావు. ఎల్ఆర్ఎస్ విషయంలో రేవంత్ రెడ్డి మాట మార్చిన తీరును కూడా వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి పోటీ పరీక్షల విషయంలో రేవంత్ రెడ్డిది డబుల్ స్టాండ్ కాదు.. ట్రిపుల్ స్టాండ్ అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కుల గణన సర్వేపై రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడారో విషయాన్ని హరీశ్‌రావు వివరించారు. ఇక కూల్చివేతల విషయానికి వస్తే.. తెలియక, అమాయకంగా కొనుగోలు చేసిన వారి విషయంలో రెగ్యులరైజ్ చేయొచ్చు కదా అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిండు.. అధికారంలోకి వచ్చాక కూల్చివేతలపై రేవంత్ రెడ్డి మాట మార్చారని హరీశ్‌రావు మండిపడ్డారు. అధికారం కోసం ఏక్ పోలీసు.. తర్వాత నో పోలీసు అని రేవంత్ అన్నారు. బెల్ట్ షాపుల వల్ల సంసారాలు నాశనం అవుతున్నాయి. ఇప్పుడేమో పల్లెలు తాగాలి.. ఖజానాలు నిండాలనే ధోరణితో విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు అనుమతి ఇస్తున్నారని రేవంత్ అరాచకాలపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం, కూలిపోవడం జరిగిపోయిందని రేవంత్ వ్యాఖ్యానిస్తే.. కానీ ఆయన మంత్రివర్గంలో ఉన్న కొండా సురేఖ రంగ నాయక సాగర్ ద్వారా నీళ్లు విడుదల చేసిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. టీడీపీలో ఉన్నప్పుడు సోనియా గాంధీ బలి దేవత అని అన్నడు. ఇప్పుడేమో సోనియమ్మ మా అమ్మ.. నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డలకు కన్నతల్లి అని అంటుండు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిని రాళ్లతో కొట్టి చంపండి అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్నడు.. ఇప్పుడేమో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నడు. శిలాఫలకాలపై కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని ఎందుకు రాస్తున్నారు.. తెలంగాణ ముఖ్యమంత్రి అని రాయొచ్చు కదా..? అని ప్రశ్నించాడు. ఇప్పుడేమో ప్రతి శిలాఫలకంపై తన(రేవంత్ రెడ్డి) బొమ్మ వేయించుకుంటున్నాడంటూ హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ హాయంలో అడ్వైజర్లకు కేబినెట్ హోదా కల్పిస్తే.. ప్రభుత్వ సలహాదారులకు కేబినెట్ హోదాకు వ్యతిరేకంగా కోర్టుల్లో పిటిషన్లు వేసిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే సలహాదారులకు కేబినెట్ హోదా కల్పించారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## అన్ని పార్టీల లోక్‌సభాపక్ష నేతలతో లోక్‌సభ స్పీకర్ భేటీ

మొదటి పేజీ తరువాయి...

ఇష్టం లేదని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓంబిర్లా అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఈ సమావేశం కొనసాగుతోంది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరించాలని ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్లను స్పీకర్ కోరనున్నట్లు సమాచారం. కాగా పార్లమెంట్‌లో గౌతమ్ అదానీ వ్యవహారంపైన, మణిపూర్ అంశంపైన, సంభాల్, అజ్మేర్ ఘటనలపైన, నిరుద్యోగ సమస్యపైన ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి. గత ఐదు రోజులుగా ప్రతిపక్షాలు ఇవే అంశాలపై చర్చకు పట్టుబడుతుండగా స్పీకర్ సభను వాయిదా వేస్తూ వస్తున్నారు. ఇవాల్టి ఫ్లోర్ లీడర్ల సమావేశం తర్వాతనైనా లోక్‌సభ కార్యకలాపాలు సజావుగా సాగుతాయో లేదో చూడాలి.



## కేసీఆర్ ఒక మొక్క కాదు.. వేగుచుక్క : కవిత

హైదరాబాద్, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మొక్క అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కేసీఆర్ మొక్క కాదు పీకేయడానికి కేసీఆర్ ఒక వేగుచుక్క అని కొనియాడారు. రేవంత్ రెడ్డి గురువులకే చుక్కలు చూపించి తెలంగాణ సాధించిన శక్తి కేసీఆర్ అని కవిత ప్రశంసించారు. ఎమ్మెల్సీ కవిత నివాసంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తే ఊరుకోబోము. ముఖ్యమంత్రి, మంత్రులు అదే పనిగా తిట్ల పరిపాలన చేస్తున్నారు. కేసీఆర్ పాలనలో నిధులు వరదలయ్యి పారేవి%ా% ఇప్పుడు రాష్ట్రంలో తిట్లు పారుతున్నాయని కవిత విమర్శించారు.





## మహిళా కానిస్టేబుల్ దారుణ హత్య

మొదటి పేజీ తరువాయి...

ఆమెకు వివాహం జరగ్గా, 10 నెలల క్రితం భర్తతో విడాకులయ్యాయి. అనంతరం నెల రోజుల క్రితం మరో వ్యక్తిని కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇది నచ్చని ఆమె సోదరుడు పకడ్బందీగా ప్లాన్ చేసి, డ్యూటీకి వెళ్తుండగా కార్‌తో ఢీ కొట్టి, వేట కొడవలితో నరికి హత్య చేశాడని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. '8 సంవత్సరాలుగా నేను నాగమణి ప్రేమించుకుంటున్నాం. మా ప్రేమ విషయం తెలిసి ఇంట్లో వాళ్లు నాగమణిని పట్టించుకోవడం మానేశారు. 2021లో ఆమెకు కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. అంతకుముందు 4 సంవత్సరాలు తను హాస్టల్?లోనే ఉంది. ఆ సమయంలో నేనే ఆమెకు కావాల్సిన అవసరాలు తీర్చి చదివించాను. కానిస్టేబుల్ జాబ్ వచ్చాక తల్లిదండ్రులు ఆమెకు దగ్గరయ్యారు. నవంబర్ 10వ తేదీన యాదగిరిగుట్టలో మేం పెళ్లి చేసుకున్నాం. పెళ్లి చేసుకున్న వెంటనే మాకు ప్రాణహాని ఉందని పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేశాం. మేం పెళ్లి చేసుకున్నప్పటి నుంచి మమ్మల్ని చంపుతామని నాగమణి కుటుంబసభ్యులు బెదిరిస్తూ వచ్చారు. ఈరోజు అనుకున్నట్టే నా భార్యను వాళ్ల తమ్ముడు చంపేశాడు. రాయపోల్ నుంచి హయత్?నగర్ బయలుదేరే ముందు నాకు ఫోన్ చేసింది. మా తమ్ముడు నన్ను చంపేస్తున్నాడు అంటూ ఫోన్ కట్ చేసింది. వెంటనే మా అన్నయ్యకు విషయం చెప్పాను. ఆయన వెళ్లేలోపే రక్తపు మడుగులో నాగమణి కొట్టుకుంటుంది.' అని నాగమణి భర్త శ్రీకాంత్ వివరించారు.

## సరికొత్తగా తెలంగాణ తల్లి విగ్రహం

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ సచివాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టించబోతున్న తెలంగాణ తల్లి విగ్రహం హైదరాబాద్ నగర శివార్లలలో రేడి అవుతోంది. దీన్ని అత్యంత గోప్యంగా డిజైన్ చేపిస్తోంది..పెద్ద అంబర్ పేట గండి చేరువు దగ్గరలోని ఓ శిల్పి దీన్ని తయారు చేస్తున్నారు.. తెలంగాణ సచివాలయం ముందు దీని కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. డిసెంబర్ 9 న ఆవిష్కరించడానికి రేడి అవుతున్నారు.. దీనిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు సీఎం%ా%ఈ ఏడాది ఫిబ్రవరి 4న కేబిటనేట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వం చేసిన ప్రకటన. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కొత్తగా రూపొందిస్తున్న తెలంగాణ తల్లి విగ్రహంపై స్పెషల్ గా ఫోకస్ చేస్తుంది సర్కార్.. దీని కోసం స్వయంగా శిల్పులతో రేవంత్ సమావేశాలు నిర్వహించారు. దాని తర్వాత డిజైన్ ను ఫైనల్ చేశారు.. సగటు తెలంగాణ మహిళ రూపంలో తెలంగాణ తల్లి ఉండనున్నట్లుగా విగ్రహనికి సంబంధించి అన్ని భాధ్యతలు చూస్తున్న వెల్లడించారు. తెలంగాణ వ్యవసాయం, బతుకమ్మ, శ్రమ జీవనం, పోరాటం, ఇలా అన్ని సందేశాలు ఇచ్చే విధంగా తెలంగాణ తల్లి విగ్రహన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. దీని కోసం ఇప్పటికే సీఎం రెండు మూడు సార్లు ఏవరికీ చేప్పకుండా విగ్రహం తయారు చేస్తున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించినట్లు చెప్పారు. ఇక తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయబోయే ప్రదేశంలో పెద్ద ఫౌంటైన్‌ను, రాత్రికాగానే లేజర్ ఫౌంటైన్ ను ఏర్పాటు చేయనున్నారు. దీన్ని ట్యాంక్ బండ్ పైకి, ఎన్టీఆర్ మార్గ్ లోకి వచ్చే సందర్శకులకు సైతం అనుమతి ఇవ్వనున్నారు.. ఇప్పుడు పెట్టబోయే విగ్రహం కోసం సాదరణ సందర్శకుల కోసం ప్రత్యేక గేటును కూడ ఏర్పాటు చేయనున్నారు. అయితే.. ప్రస్తుతం సర్కార్ ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తుంది.. డిసెంబర్ 9వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి..డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా.. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. సోనియా గాంధీ జన్మదినంతో పాటు ప్రజా పాలన ఏడాది విజయోత్సవాలను ఘనంగా నిర్వహించేలా రేవంత్ రెడ్డి సర్కార్ ప్లాన్ చేసింది.

## మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

మొదటి పేజీ తరువాయి...

హైకోర్టుకు తెలిపారు. అనంతరం ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదిస్తూ, పోలీసులు భద్రత దృష్ట్యా మృతదేహాలను ఆసుపత్రికి తరలించామని కోర్టుకు తెలిపారు. కేఎంసీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలోనే పోస్టుమార్టం నిర్వహించారని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియను మొత్తం వీడియో తీశారని పేర్కొన్నారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలని పోలీసులకు ఆదేశాలిచ్చింది. అలాగే మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు చూపించాలని తెలిపింది. ఈ విషయంపై తదుపరి విచారణను రేపటికి(03-12-2024)కి హైకోర్టు వాయిదా వేసింది. మావోయిస్టుల ఎన్?కౌంటర్?పై డీజీపీ జితేందర్? రెడ్డి స్పందించారు. మావోయిస్టులపై విషపదార్థాలు ప్రయోగించారనేది దుష్ప్రచారమని అన్నారు. మావోయిస్టులు స్పృహ కోల్పోయాక కాల్పులు జరిపామనడం అవాస్తమని తెలిపారు. వారు అత్యాధునిక ఆయుధాలతో పోలీసులపై కాల్పులు జరిపారని వివరించారు. పెట్రోలింగ్? చేస్తున్న పోలీసులపై మావోయిస్టులు కాల్పులు జరపడంతో, పోలీసులు ఎదురు తిరిగి కాల్పులు జరపడంతో ఏడుగురు మావోయిస్టులు మరణించారని వెల్లడించారు. హైకోర్టు, ఎన్?హెచ్?ఆర్సీ సూచనల మేరకు శవపరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఎన్?కౌంటర్? కేసు దర్యాప్తు అధికారిగా వేరే జిల్లా డీఎస్పీని నియమించినట్లు డీజీపీ జితేందర్? ప్లైస్? నోట్?లో వివరాలు వెల్లడించారు.



కాగా ములుగు జిల్లా ఏటూరు నాగారంలో జరిగిన ఎన్‌కౌంటర్?లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ బూటకు ఎన్?కౌంటర్?పై తెలంగాణ హైకోర్టులో పౌరహక్కుల సంఘం లంచ్ మోషన్ పిటిషన్?ను దాఖలు చేసింది. మావోయిస్టుల భోజనంలో విషప్రయోగం జరిగిందని పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై న్యాయస్థానం మధ్యాహ్నం విచారణను చేపట్టింది. మృతదేహాలను వైద్య నిపుణుల సమక్షంలో పోస్టుమార్టం జరపాలని పిటిషన్?లో పౌరహక్కుల సంఘం పేర్కొంది. పోస్టుమార్టాన్ని వీడియో ద్వారా రికార్డు చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించారు. మరోవైపు కుర్సం మంగు, అలియాస్ భద్రుపై రూ.20 లక్షల రివార్డు ఉన్నట్లు జిల్లా ఎస్పీ శబరీష్? తెలిపారు. పూలకొమ్మ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న గ్రౌండ్స్? బలగాలపై మావోయిస్టులు దాడి చేయడంతో ఆత్మ రక్షణ నిమిత్తం కాల్పులు జరిపామని తెలిపారు.

మావోయిస్టుల మృతదేహాల తరలింపులో హైడ్రామా చోటుచేసుకుంది. తెల్లవారుజామున ఎన్?కౌంటర్ జరిగినా, రాత్రి ఏడు గంటల వరకూ మృతదేహాల తరలింపు జరగలేదు. తొలుత ములుగు ఏరియా ఆసుపత్రికి మృతదేహాలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఫ్రీజర్లను సైతం సిద్ధం చేశారు. ఆఖరి నిమిషంలో రాత్రి పదకొండున్నర గంటల ప్రాంతంలో ఏటూరునాగారం సామాజిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇవాళ ఫోరెన్సిక్ వైద్యులు శవ పరీక్షలు నిర్వహించిన అనంతరం, మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు.వారం రోజుల పాటు పీపుల్స్ గెరిల్లా ఆర్మీ వారోత్సవాలు జరుగుతాయని మావోయిస్టులు ముందే ప్రకటించగా, దానికి ఒకరోజు ముందే ఈ ఘటన జరగడంతో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలినట్లైంది. ములుగు ఎన్?కౌంటర్? ఘటనపై తెలంగాణ పౌరహక్కుల సంఘం నేతలు పలు సందేహాలు వెలిబుచ్చుతున్నారు. పోలీసులెవ్వరికీ గాయాలు కాలేదని, అసలు ఎన్?కౌంటర్? జరిగినట్లు లేదని, అన్నంలో విషం పెట్టి, స్పృహ కోల్పోయిన తర్వాత చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపారని సంఘం నేతలు ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్?కౌంటర్?పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, నిపుణులైన వైద్య బృందం పర్యవేక్షణలో వైద్య పరీక్షలు జరగాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనా స్థలం నుంచి ఆయుధాలు, కిట్ బ్యాగులు, మావోయిస్టు విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

# ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యం: బీజేపీ



రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

బుద్వేల్, డిసెంబరు2(ప్రభాత ఉదయం) : ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తామని ఎన్నికల మెనిఫెస్టోలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమయిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ నాయకులు ఆరోపించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ఉప్పర్ పల్లిలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వెంకట్ రెడ్డిని కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ డ్డి లు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న వారు అధికారంలోకి రావడానికి ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. ఎన్నికల సమయం లో కాంగ్రెస్ ఇచ్చిన 66 హామీలు ప్రజలను మోసపరిచేవిగా ఉ న్నాయన్నారు. కాంగ్రెస్ విజయోత్సవాలు అంటు ప్రజలలోకి ఏ మొఖం పెట్టుకుని వస్తుందని ప్రశ్నించారు. కార్యక్రమంలో అత్తాపూర్ కార్పొరేటర్ మోంద్ర సంగీత గౌరీశంకర్, పార్టీ రాష్ట్ర నాయకులు టి. అంజన్ కుమార్ గౌడ్, బుక్క వేణుగోపాల్, రాజేం ద్రనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పొన్నమోని మల్లేశ్ యాదవ్, జిల్లా నాయకులు ఎన్.మల్లారెడ్డి, ఎం.కొమురయ్య, లక్ష్మీనారాయణ, బొక్క బాల్ రెడ్డి, షాబాద్ విజయ్ కుమార్, అడికె జనార్దన్, మహేశ్ యాదవ్, భిక్షపతి యాదవ్, ఎ.భీమార్జున్ రెడ్డి, జోగి రవి, డి.సత్యనారాయణ, సులిగె వెంకటేశ్, ప్రశాంత్ నాయక్, భువనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ కార్యదర్శిగా, తెలంగాణ భవన్ ఇన్‌చార్జిగా 20 సంవత్సరాల పాటు సేవలందించిన మాదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న పో రెడ్డి ధర్మారెడ్డి

## బిఆర్ఎస్ కార్యదర్శిగా మాదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి దంపతులను సన్మానించిన ధర్మారెడ్డి

రాజేంద్రనగర్, డిసెంబర్ 2(ప్రభాత ఉదయం) బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, తెలంగాణ భవన్ ఇన్‌చార్జిగా 20 సంవత్సరాల పాటు సేవలందించిన మాదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి వీడ్కోలు కార్యక్రమాన్ని సోమవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి పాల్గొని ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి దంపతులకు శాలువాకప్పి గౌరవప్రదంగా సన్మానించారు.



మూసిలో చెత్త ను డంపింగ్ చేస్తున్న బండ్లగూడ మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం ట్రాక్టర్ డ్రైవర్

## ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం మూసి ప్రక్షాళన... మరోవైపు బండ్లగూడ మున్సిపల్ చెత్త డంపింగ్

బండ్లగూడ, డిసెంబర్ 2(ప్రభాత ఉదయం) రాష్ట్ర ప్రభుత్వం మూసి నీ ముస్తాబు చేసేందుకు తగు ప్రణాళికతో ముందుకు వెళుతుంది కానీ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య విభాగం అధికారుల సిబ్బంది మూసిని మరింత కంపుకొట్టేలా తమ పనులను వేగవంతం చేస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలోని చెత్తాచెదారాలను డాక్టర్ల ద్వారా ప్రతిరోజు కిస్మత్పూర్ లోని మూసి వాగులో డంపు చేస్తున్నారు ఇదేమని అడిగితే ఎక్కడ వేయాలని తిరిగి ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి సుందరీకరణ కోసం భారీ ప్రాజెక్టుతో ముందుకు వచ్చి తగు ప్రణాళికతో ముందుకు వెళుతున్నారు ఇందులో భాగంగా మూసిలోని అక్రమ కట్టడాలను సైతం కూల్చివేస్తున్నారు. ప్రజలనుండి వ్యతిరేకత వస్తున్నప్పటికీ వారిని సమదా ఇస్తూ మూసి సుందరీకరణకు సహకరించాలని కోరుతున్నారు. ఈ విషయంలో అధికారులు సిబ్బంది ప్రభుత్వానికి సహకరించి మూసిని బాగు చేసే పనిలో భాగస్వామ్యం కావాలి కానీ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య విభాగం అధికారులు సిబ్బంది భిన్నంగా ప్రవర్తిస్తున్నారు . కార్పొరేషన్ పరిధిలోని చెత్తాచెదారాలను తీసుకువచ్చి కిస్మత్పూర్ ప్రాంతంలోని మూసిలో డంపు చేస్తున్నారు. ప్రతిరోజు పదుల సంఖ్యలో వాహనాలలో చెత్తాచెదారాలను తీసుకువచ్చి మూసీలో వేస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే చెత్తను ఎక్కడ వేయాలంటూ తిరిగి ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మూసీలో వేసిన చెత్తాచెదారాలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు



మూసీలో డంపింగ్ చేసిన చెత్త చెదారం



ఎస్ బి ఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి ని మర్యాద పూర్వకంగా కలసిన వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

## ఎస్బీఐ సీఎస్ఆర్ నిధులతో రాజేంద్రనగర్‌లో ఆదునిక వ్యవసాయ ల్యాబ్‌ల నిర్మాణం

బుద్వేల్, డిసెంబరు 2 (ప్రభాత ఉదయం): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) చైర్మన్ శ్రీనివాసులు శెట్టిని సోమవారం ముంబై లోని ఆయన కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీనివాసులు శెట్టి రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థి కావడం గమనార్హం. త్వరలో జరుగనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలలో పాల్గొనవలసిం దిగా ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య శ్రీనివాసులు శెట్టిని ఆహ్వానించారు. ఈ సందర్భం గా ఎస్బీఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి మాట్లాడుతూ, రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో సీఎస్ఆర్ నిధుల ద్వారా అడ్వాన్సడ్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ల్యాబ్ తో పాటు ఆధునిక వ్యవసాయ ల్యాబ్ ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలి పారు. డిసెంబరు 21, 21 తేదీలలో జరిగే విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలలో ఎస్బీఐ తరపున ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పాల్గొనే విదంగా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో గడిపిన రోజులను ఉప కులవతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యతో పం చుకున్నారు. ఈ సమావేశంలో వర్సిటీ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జెల్లా సత్యనారాయణ పాల్గొన్నారు.



## పేషెంట్ కేర్ ప్రొవైడర్స్ లేక రోగుల ఇబ్బందులు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్2(ప్రభాత ఉదయం)ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే నిరుపేద రోగుల్లో చాలా మంది నిరక్ష రాశ్యులు కావడంతో ఆస్పత్రిలో ఏ డాక్టర్ ఎక్కడ ఉంటాడో? ఏ వార్డు ఎక్కడ ఉంటుందో? ఏ పరీక్ష ఎక్కడ చేస్తారో? వారికి తెలియదు. వారికి సహాయం చేసేందుకు ప్రభుత్వం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో పేషెంట్ కేర్ ప్రొవైడర్స్ సర్వీసులను ఏర్పాటు చేసింది. ప్రభుత్వం ఉన్నతాశయంతో ఏర్పాటు చేసిన ఈ సేవలు ప్రస్తుతం 'కేర్ లెస్'గా మారాయి. పేషెంట్ కేర్ ప్రొవైడర్స్‌ను నియమించిన ఎప్పుడు అందుబాటులో ఉ ఒడటం లేరు. సోమవారం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన ఓ మహిళను పేషెంట్ కేర్ ప్రొవైడర్స్ సిబ్బంది లేకపోవడంతో పేషెంట్ బందువులు ఆమెను స్ట్రెచర్‌పై తీసుకెళ్లారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్ కేర్ ప్రొవైడర్స్ నియమించిన వారు ఇతర పనులలో నిమగ్నమవుతున్నారని, ఎవరిని అడిగిన పొంతన లేని సమాధానం చెప్తున్నారని రోగుల బందువులు ఆరోపిస్తున్నారు. ఇకనైన జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు కల్పించి, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రికి వచ్చు రోగుల కుటుంబసభ్యులు కోరుతున్నారు.

# విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలి

### సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించాలి: ఎస్ పి శ్రీనివాసరావు

### నూతనంగా ట్రైనింగ్ పూర్తి చేసుకున్న కానిస్టేబుల్స్‌కు జిల్లా ఎస్పీ దిశానిర్దేశం



పోలీస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్ పి శ్రీనివాసరావు



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం): విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేస్తూ,ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించాలనీ జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ట్రైనింగ్ పూర్తి చేసుకొని కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు దిశానిర్దేశం చేశారు. జోగులాంబ గద్వాల్ జిల్లా నుండి 72 ( మహిళలు -25 ) సివిల్, 33 ఏఆర్ ( మహిళలు - 5) కలిపి మొత్తం 105 ( మహిళలు - 30) మంది సెలెక్ట్ అయి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని జోగులాంబ గద్వాల్ జిల్లాలో విధులు నిర్వహించడానికి రావడం జరిగినందున సోమవారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయం లోని గ్రీవెన్స్ హాల్ నందు వారితో సమావేశ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పని చేయడం అనేది ప్రజలకు అత్యంత చేరువగా ఉంటూ సేవ చేసే గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. పోలీసుశాఖ మిగిలిన ఇతర ప్రభుత్వ ఉద్యోగాలతో పోలిస్తే ఎంతో భిన్నమైనదని, ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీసు ఉద్యోగ బాధ్యతల్లో చేరిన మరుక్షణం నుండే ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటాడని శాంతి భద్రతల పరిరక్షణ కోసం అనుక్షణం పాటుపడతాడని పేర్కొన్నారు. పోలీసు శాఖలో ఏ హోదాలో ఉద్యోగంలో చేరినప్పటికీ ప్రతి ఒక్కరూ శాంతిభద్రతల పరిరక్షణలో సమాన ప్రాధాన్యత, బాధ్యత కలిగి ఉ ఒటారని అన్నారు. నూతన కానిస్టేబుళ్లకు ఉన్నతాధికారుల నుండి సంపూర్ణ సహాయ సహకారాలు అందుతాయని, వారి సూచనలకు ఆదేశాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. నూతన కానిస్టేబుళ్లు అందరికీ 15 రోజుల పాటు రైటర్ , కోర్టు డ్యూటీ, పూర్తి భరోసా, సఖి, షి టీం, రిసెప్షన్, %జజుచీూ%, బీట్ సిస్టం, వెహికల్ చెకింగ్, కార్డన్ అండ్ సెర్చ్, డయల్ -100 కాల్స్ అటెండ్, ఔట్ డోర్ ట్రైనింగ్,బందోబస్తు మరియు జిల్లా పోలీస్ కార్యాలయం లోని వివిధ విభాగాలలో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు రికార్డు వర్క్ నేర్చుకోవాలని, అలాగే అన్ని వర్టికల్స్ పై అవగాహన కలిగి ఉండాలనీ అన్నారు.15 రోజుల ట్రైనింగ్ అనంతరం వారి వారి శక్తి సామర్థ్యాలకు, విభిన్న నైపుణ్యాలకు తగినట్టుగా వివిధ పోస్టులలో అవకాశాలు కల్పించబడతాయని పేర్కొన్నారు: కాలానుగుణంగా నేరాల తీరు మారుతుందని ప్రస్తుతం సైబర్ క్రైమ్, డ్రగ్స్ నేరాలు పెరిగాయని, రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ క్రైమ్ వంటి సాంకేతికపరమైన నేరాల నేపథ్యంలో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారిని అటువంటి చదువులు చదివిన వారికి సైబర్ క్రైమ్, ఐటి సెల్ వంటి విభాగాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. నేర నియంత్రణలో శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అత్యున్నత స్థాయిల జిల్లలో పోలీసులు వినియోగిస్తున్నారని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. జిల్లాకు కొత్త బ్యాచ్ రావడం వాళ్ల పోలీస్ ఇంప్రోవింగ్ పెరిగిందని అధికారులకు తెలిసేల విధులు నిర్వహించాలని, 100% కమిట్మెంట్ తో భాద్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని , విధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యమివ్వాలన్నారు. పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిన ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. మీరు పోలీస్ కాక ముందు బాధితుడికి పోలీస్ ఏలాంటి న్యాయం కావాలని ఆశించారో ఇప్పుడు మీ నుండి బాధితులు ఆ విధంగా న్యాయం కావాలని ఆశిస్తారని వాటిని నెరవేర్చే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె.గుణ శేఖర్, ఆర్.ఐ వెంకటేష్, ఎస్బి ఎస్సై శ్రీనివాస్,ఆర్ ఎస్సై చంద్ర కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుడు శీలం రవి, స్వర్ణలత దంపతులకు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బాబురావు



శంషాబాద్, డిసెంబర్ 2(ప్రభాత ఉదయం) రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడు శంషాబాద్ మండల సీనియర్ బిజెపి నాయకుడు శీలం రవి స్వర్ణలతల 25వ వివాహ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో పాటు శ్రేయోభిలాషులు వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు శీలం రవి స్వర్ణలత దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .శంషాబాద్ లోని నివాసంలో రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొని కేక్ కట్ చేయించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

